ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3

గురువారం, సెప్టెంబర్ 25, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## అడవి బిడ్డలకు తీరని తిప్పలు

**టి మీడియా, సెప్టెంబర్ 24, పినపాక ప్రతినిధి:**



పినపాక మండలంలోని సుందరయ్య నగర్ ఆదివాసి గ్రామానికి చెందిన జ్యోతి అనే గర్భిణీ మహిళ కు బుధవారం పురిటి నొప్పులు రావడంతో, రహదారి సౌకర్యం లేక ఆమె కుటుంబ సభ్యులు డోలి కట్టి జానంపేట ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికీ మండలంలో సరియైన రహదారి సౌకర్యం లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. వర్షాకాలం కావడంతో అంబులెన్స్ లు బీటీ రోడ్డు, మెటల్ రోడ్డు ఉన్నంతవరకే వెళ్తాయి. మట్టి రోడ్లు, కాలిబాట దారి ఉన్న గ్రామాల ప్రజలు అత్యవసర సేవలు పొందేందుకు అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆదివాసి గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

# ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇండ్లు

### ఆరెంపులలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రారంభోత్సవం



### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టీ మీడియా సెప్టెంబరు 24ఖమ్మం**

: పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వంచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటిశ్రీనివాసరెడ్డిఅన్నారు.మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఆరెంపుల గ్రామంలో నిర్మించి పూర్తి చేసిన జెల్ల విజయ కుమారి, చెన్నబోయిన నరేష్, షేక్ నాగుల్ పాషా, చిర్ర రాజ్యం, సమర్ధపు మమత, షేక్ రంజాన్ పాషా లకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చిర్ర రాజ్యం ఇంట్లో మంత్రి, కలెక్టర్, సిపి లు భోజనం చేశారు.ఈ సందర్భంగామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారం, స్వార్థం కోసం కాకుండా పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఉపయోగపడాలనే తాపత్రయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖను తనకు కేటాయించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు హౌసింగ్ కార్పోరేషన్ ను రద్దు చేశారని మంత్రి విమర్శించారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. గత పాలకులు పేదల సొంతింటి నిర్మాణాలను పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేశారని, ధనార్జన కోసం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయంలోనే కూలిపోయిందని అన్నారు.

గత పాలకులు చేసిన భారీ అప్పులు, కుదేలైన ఆర్థిక వ్యవస్థ ఉన్న సమయంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగిందని, తర్వాత రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గంలో నేడు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని



తెలిపారు. 15 కోట్లతో కోల్డ్ స్టోరేజ్ ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ద్వారా శంకుస్థాపన చేశామని, సన్న వడ్లకు క్వింటాకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరెంపుల గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 6 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోష కరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.మన ఖమ్మం జిల్లాలో మొదటి విడత క్రింద 16 వేల 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే 14 వేలకు పైగా ఇండ్లు మార్కింగ్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 142 కోట్ల రూపాయలు 10 వేల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో జమ చేశామని అన్నారు.అనంతరం ఆరెంపుల నుండి ఖమ్మం – వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా యన్.డి.ఆర్. గోదాము వరకు 77 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పశు సంవర్ధక ఉప కేంద్రం నూతన భవనం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాలకు,

ఎం.పి.పి.ఎస్. ఆరెంపులలో 13.50 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. తదనంతరం ఆరెంపుల జెడ్పీ హెచ్.ఎస్. పాఠశాల ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను, మంజూరైన నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ

మిగతా 2లో



## పలువురిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు

**టి మీడియా, సెప్టెంబర్ 24,ఖమ్మం:**

జిల్లాలో ఇటీవల మృతి చెందిన పలువురికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం గోపాలరావుపేటలో బుధవారం మాజీ డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మకు నివాళు లు అర్పించారు. అనంతరం శేఖర్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామానికి చేరుకుని ఇటీవల మృతి చెందిన బండారు సూరయ్య చిత్రపటానికి అంజలి ఘటించారు. సూరయ్య భార్య, కుమారులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు ఉన్నారు.



## సంస్కృతి పరిరక్షణ బాధ్యత గిరిజనులదే

-మాజీ ఎంపీ మిడియం బాబురావు

3లో

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

-మాజీ ఎమ్మెల్యే కందాల

3లో

# బతుకమ్మ పండుగ ఆత్మీయత, సమైక్య ప్రతీక

### -నగర మేయర్ పునుకొల్లు నీరజ

**టి మీడియా, సెప్టెంబర్ 24,ఖమ్మం:**బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా నిర్వహించారు.నాల్గవ రోజు బుధవారం సాయంత్రం పూల పండుగ బతుకమ్మ వేడుకలలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో పూలతో పేర్చిన బతుకమ్మలతో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్, మెప్మా, మునిసిపాలిటీలకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో సందడి చేస్తూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ పూలను కొలిచే పండగ అని అన్నారు. మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యాత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అని తెలిపారు.ఈ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలి

**టీమీడియా, సెప్టెంబర్ 24, ఖమ్మం :** ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లోనెలకొన్న ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఖమ్మం పట్టణం పరిధిలో 44వ డివిజన్, ఎన్ ఎస్ టీ,రోడ్ క్యూర్ హాస్పిటల్ లైన్, లెనిన్ నగర్, బాలాజీ నగర్, నెహ్రూ నగర్, ఏరియాలలో హాస్పిటల్స్ వెళ్లే సామాన్య ప్రజలకు, ఆ ఏరియా నివాసులకు,వాహనదారులకు, ఎమర్జెన్సీ పేషెంట్ల అంబులెన్లకు ట్రాఫిక్ రద్దీగా ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారని ఖమ్మం టూ టౌన్ పరిధిలో ఉన్నటువంటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఖమ్మం కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి కి , రూల్స్ కి విరుద్ధంగా హాస్పిటల్ కి సంబంధించిన బిల్డింగ్స్ మరియు కమర్షియల్ బిల్డింగ్స్, రోడ్స్ ని ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల, ఇరుకు రోడ్లు కావడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవ్వడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, 53,57,56 డివిజన్లకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం బైపాస్ రోడ్ లో విజయనగర్ కాలనీ సాయిబాబా ఆర్చ్ దగ్గర కొత్త బస్టాండ్ ఏరియాలో ఎక్కువ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి నియంత్రించాలని, వినతి పత్రం అందచేశారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం బిజెపి టూ టౌన్ నేతలు, మందడపు సుబ్బారావు,మేకల



నాగేందర్, దాసరి మధు, రుద్ర గాని మాధవ్గౌడ్, కృష్ణ చారి, మహేందర్ సింగ్,నక్క రవి గౌడ్, పాశం శ్రీనివాసరెడ్డి, భూక్యా వెంకట్, ఉపేంద్రమ్మ, సురేష్ గౌడ్,యుగంధర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**

**టి మీడియా, సెప్టెంబర్ 24,టేకులపల్లి :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోడు ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నట్లు తెలిపారు. తెలియని వ్యక్తులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, ఓటీపీలు పంచుకోవద్దన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**టి మీడియా, సెప్టెంబర్ 24,కామేపల్లి :** ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని దుర్గామాత మండపాలను సందర్శించి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ.. లబ్ధిదారులు సాధ్యమైనంత తొందరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఎంత త్వరగా పూర్తయితే అంత తొందరగా బిల్లులు మంజురవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేశ్, జన్నారపు లింగయ్య, భూక్య నాగేంద్రబాబు, వేముల రాంబాబు, గునగంటి నాగరాజు, అశోక్, బత్తుల రాములు, గుడివాడ శ్రీను, రేళ్ల నాగమణి, కళావతి, బండి లక్ష్మీనర్స్, తురక రవి, బండి నాగరాజు, బండి పాపయ్య, గుండ్ల వెంకన్న, పూజారి గణపతి, బొట్ల మధు, పంచాయతీ సెక్రెటరీ శంకర్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా, సెప్టెంబర్ 24, పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండలంలోని 97 మంది లబ్ధిదారులకు బుధవారం పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామ ని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, తహసిల్దార్ మనిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎం పి ఓ ముత్యాలరావు, ఇతర మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ ఆమరణ దీక్షకు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు

**-డాక్టర్ కే వి కృష్ణారావు వెల్లడి**

**టీమీడియా, ఖమ్మం : సెప్టెంబర్** 26వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పర్యవేక్షణ లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ బి సి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు . ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి.కృష్ణారావు పేర్కొన్నారు . బి.సి.ల స్థానిక సంస్థల రిజర్వేషన్ కోసం ఆమరణ దీక్ష కు పూనుకోవటమనేది చాలా గొప్ప విషయం అని అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని బి.సి.సంఘాలు పార్టీల కి అతీతంగా బీసీలు అందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెళ్ళూరి విజయకుమార్ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంత లక్ష్మి , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ , టౌన్ అధ్యక్షుడు మల్లికార్జున్ , జిల్లా యూత్ అధ్యక్షుడు కూరపాటి సతీష్ , టౌన్ మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## భవిత నిర్మాణాలు వేగవంతం చేయాలి

**టి మీడియా, సెప్టెంబర్24,పినపాక ప్రతినిధి:**
దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న భవిత భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో వివిధ పాఠశాలల్లో జరుగుతున్న సివిల్ వర్క్ ను పరిశీలించారు. నూతన భవిత నిర్మాణాలు, దివ్యాంగుల నూతన మరుగుదొడ్ల నిర్మాణం, భవిత కేంద్రాల మరమ్మత్తులు, కేజీబీవీ లలో మరమ్మత్తులు, పీఎం శ్రీ లలో లేబోరేటరీల నిర్మాణం వంటి పనులను పరిశీలించారు.పనులు నాణ్యంగా ఉండాలని, ఎస్టిమేషన్ కు, డిజైన్ కు అనుగుణంగా నిర్మాణాలు ఉండాలని ఇంజనీర్ లకు సూచించారు.ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్. కె. సైదులు, డి ఈ నాగేశ్వర చారి, ఏ ఈ సత్య శ్రీనివాస్, మండల విద్యాధికారులు, వీరాస్వామి, నాగయ్య, ఐ ఈ ఆర్ పి లు జాన్సీ, నాగశ్రీ, అంబిక తదితరులు పాల్గొన్నారు.



## డిపో మేనేజర్ కి ఈ యూ నేతలు స్వాగతం

**టి మీడియా,సెప్టెంబర్ 24,ఖమ్మం:**
టీజీఎస్ ఆర్ టి సి ఖమ్మం డిపో నూతనంగా మహబూబాబాద్ నుండి ఖమ్మం బదిలీగా వచ్చిన డిపో మేనేజర్ శివప్రసాద్ ని టి జి ఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ డిపో కమిటీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జిల్లా కార్యదర్శి పిల్లి రమేష్ డిపో కార్యదర్శి బుచ్చిబాబు టి ఐ 3 రామకృష్ణ మెకానిక్ కృష్ణ జెకె కుమార్ సి ఆర్ సి రెడ్డి పాషా తహర్ భాష నాగరాజు పెంటయ్య తదితరులు పాల్గొన్నరు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- మాజీ జడ్పీటీసీ దేవేంద్రం ,కాంగ్రెస్ నాయకులు**

**టి మీడియా, సెప్టెంబర్ 24, ముదిగొండ**
:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం సువర్ణపురం మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం సిఫారసు మేరకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామంలోని లబ్ధిదారులు వీరంశెట్టి సుజాత 55 వేలు,వినుకొండ నాగేంద్రబాబు 25 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ప్రజాపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని ఈ సందర్భంగా అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో ముదిగొండ మండల సేవాదళ్ అధ్యక్షులు జెట్టి వినోద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, చెరుకూరి రామయ్య, పాల్గొన్నారు.

## ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇండ్లు

చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు హరినాథ బాబు, వెన్నపూసల సీతారాములు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో శ్రీదేవి, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.



## ఆర్టీసీ ఖమ్మం డిపో డిఎంగా మేడా శివప్రసాద్ బాధ్యతల స్వీకారం

**-పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు**

**టి మీడియా,సెప్టెంబర్ 24, ఖమ్మం :**ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన మేనేజర్ (డిఎం)గా మేడా శివ ప్రసాద్ పదవీ బాధ్యతలుస్వీకరించారు.ఆర్టీసీ మహబూబాబాద్ డిఎం గా బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీ పై సోమవారం మధ్యాహ్నం ఖమ్మం డిపో మేనేజర్ ఛాంబర్ లో నూతన డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శివ ప్రసాద్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను అభినందిస్తూ శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.విజయదశమి పండుగ ముందు డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించటం సంతోషదాయకమని ఖమ్మం డిపోలో మీ ఉద్యోగ ప్రస్థానం విజయవంతం కావాలని “ఆల్ ద బెస్ట్ సార్” అంటూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అందరికీ నూతన డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు.డిపో అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని డిఎం కోరారుకార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య,సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాసరావు,గడ్డం అయోధ్య, అనంతారం డీవిభద్రం,వై.శ్రీను,కృష్ణయ్య,సరిత,బేబీ,గుజ్జు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముద్ద పప్పు బతుకమ్మ వేడుకలు

**టి మీడియా, సెప్టెంబర్ 24, ఖమ్మం :** 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ముద్ద పప్పు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఈ బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ప్రముఖులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**టి మీడియా, సెప్టెంబర్ 24, జూలూరుపాడు :** జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండల కేంద్రం నుండి పాపకొల్లు గ్రామం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వినోబా నగర్, రామచంద్రాపురం, గుండెపుడి గ్రామాల్లోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సూరారం, కొత్తూరు, గుండ్లరేవు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవన కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసిరాం, ఆర్ అండ్ బి ఏఈ గణేశ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట్‌రెడ్డి, దుద్దుకూరు మధుసూదన్ రావు, మంగీలాల్, సీతారాములు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి



**-ఐటీడీఏ ముందు**

### డ్వాక్రా మహిళల ఆందోళన

**టీ.మీడియా,సెప్టెంబర్24 ,చింతూరు:** వెలుగులో 2018 లో జరిగిన వెలుగు అవినీతిలో భాగంగా క్రాంతి సేన వివో, కావేరి వివో లా కింది నుంచి పై వరకు అధికారుల చేతివాటంతో 35 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని దాని వలన ఈ రెండు వీవోల్లో ఉన్న 200 మంది మహిళలు నష్టపోయారని తక్షణమే అధికారులు మీద చర్యలు తీసుకొని, అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేసి, మాకు న్యాయం చేయాలని ఎర్రంపేట గ్రామ మహిళలు ఐటిడిఏ ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నారావు, సిఐటియు నాయకులు వెంకట్, గిరిజన సంఘం నాయకులు సురేష్ లు మహిళలకు మద్దతుగా నిలబడి అధికారులపై చర్యలు తీసుకోవాలని నినదించారు. అధికారులు చేసిన తప్పుకి వెలుగు ద్వారా ఈ మహిళలకి కొత్త లోన్లు ఇవ్వడానికి కూడా ఇప్పుడున్న అధికారులు చొరవ చూపడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన అవినీతిపై ఉన్నత అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఆడిట్ కమిటీ వేసి ఆడిట్ చేసి అవినీతి జరిగిన మాట వాస్తవం అని తేల్చారని అన్నారు. కానీ ఆరు,ఏడు సంవత్సరాలు కావస్తున్న అవినీతి అధికారులపై సొమ్ము రికవరీ చేయకపోవడం దుర్మార్గం అని అన్నారు. అధికారుల ఒత్తిడి వలన రికవరీ కావలసిన సొమ్మును నీరు కార్చారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేసి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని, కొత్త లోన్లు సభ్యులకు వచ్చే విధంగా సమస్యను పరిష్కారం చేయాలనిమహిళలు కోరారు. అనంతరం పిఓ కి వినతి పత్రం ఇచ్చారు. పిఓ మాట్లాడుతూ ఒక నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎర్రంపేట మహిళలతోపాటు గ్రామ పూజారి రాజు, నాగార్జున, సుబ్బారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

**-మాజీ ఎమ్మెల్యే కందాల**

**టి మీడియా, సెప్టెంబర్ 24,ఖమ్మం రూరల్ :** ఆపద వచ్చిందని, ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడొద్దని, బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి భరోసానిచ్చారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ ప్రెసిడెంట్ బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ ఎండపల్లి ప్రసాద్, పార్టీ నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన జలగం నగర్ పొన్నెకల్ కొండాపురం ఎం.వెంకటయ్యపాలెం, ఏదులాపురం, గూడూరు పాడు, మంగళగూడెం, పోలేపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలు, సానుభూతిపరులు, బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతి చెందిన వ్యక్తుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకపోయినా పాలేరు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, అన్ని విధాల ఆదుకుంటానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మీ కష్టసుఖాలలో తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పేరం వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ దుర్గయ్య, సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్, బానోతు కృష్ణ, బానోత్ మోహన్, గడ్డ వీరన్న, అక్కినపల్లి వెంకన్న, మేకల ఉదయ్, రెడ్యానాయక్, మురళి, మేకల నాగేశ్వరరావు, మైబల్లి సాహెబ్, వెంపటి ఉపేందర్, మట్టా వెంకటేశ్వరరావు, బాలు నాయక్, ముత్యం కృష్ణారావుతో పాటు ఆయా గ్రామాల తాజీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## 26నఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

**టి మీడియా, సెప్టెంబర్ 24,కొత్తగూడెం:** సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.500 బోనస్ ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 26న స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పెద్దబోయిన సతీశ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం వివిధ ఏరియాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కార్మికులతో ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం సింగరేణి వార్షిక లాభాల్లో కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల బోనస్‌ను యాజమాన్యం ప్రకటించింది.గతేడాది రూ.5 వేలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కేవలం రూ.500 మాత్రమే పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు రూ.10 వేలు బోనస్‌గా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 26న స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శంకర్, నాగమ్మ, మల్లేశ్, లోకేశ్, సురేశ్, తార, రోజా, లక్ష్మీ పాల్గొన్నారు.





## విద్యుత్ బోరుకు మరమ్మతు చేయాలని వినతి

**టి మీడియా, సెప్టెంబర్ 24,కారేపల్లి (సింగరేణి )**

:మండలం చీమలపాడు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో చెడిపోయిన విద్యుత్ మోటార్‌కు మరమ్మతులు చేపించాలని స్థానిక ఎం ఎల్ హెచ్ పి కళ్యాణి, ఏఎన్ఎం ముక్తి నాగమణి బుధవారం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోరు మరమ్మతు కారణంగా సబ్ సెంటర్‌లో నీటి సమస్య తలెత్తిందన్నారు. వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు, మందుల కోసం సబ్ సెంటర్‌కు వచ్చే ప్రజలు సైతం నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావునా అధికారులు వెంటనే స్పందించి బోరు మరమ్మతు చేపించాలని వారు కోరారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**-సీఐ సత్యనారాయణ**

**టి మీడియా, సెప్టెంబర్ 24,టేకులపల్లి:** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. టేకులపల్లి మండలంలోని సంపత్‌నగర్ సమీపంలోని వాగును బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇసుకను వాగు నుండి అక్రమంగా రవాణా చేయడం నేరమని, అనుమతులు లేకుండా ఇసుకను తోడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా రవాణా చేయొద్దని, అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు

## సంస్కృతి పరిరక్షణ బాధ్యత గిరిజనులదే

**-మాజీ ఎంపీ మిడియం బాబురావు**




**టి మీడియా, సెప్టెంబర్ 24,ఇల్లెందు :** ఆదివాసి భాష, సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసి గిరిజనులదేనని భద్రాచలం మాజీ ఎంపీ మిడియం బాబురావు అన్నారు. బుధవారం ఇల్లెందు పట్టణం సాహితీ డిగ్రీ కళాశాలలో టి ఏ జి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదివాసి గిరిజన సాంస్కృతిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివాసి ఉపాధ్యాయులు సేకరించిన 150 రకాల అడవి విత్తనాల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదివాసి సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ఆదివాసీలపై ఉందన్నారు. అలాగే విత్తన ప్రదర్శన మంచి కార్యక్రమం అని, నిర్వాహకులను అభినందించారు.